నివేదించదగినది

భారత అత్యున్నత న్యాయస్థానం
క్రిమినల్ అప్పీలు అధికారపరిధి

రిట్ పిటిషన్ (Crl.) నం. 429/2022

మక్కెళ్ల నాగయ్య ...పిటీషనర్

వర్సెస్

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ...ప్రతివాది

ఉత్తర్వు

1. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 ప్రకారం దాఖలైన రిట్ పిటిషన్. జువెనైల్ జస్టిస్ (పిల్లల రక్షణ మరియు సంరక్షణ) చట్టం, 2000 (ఇకపై 'జువెనైల్ జస్టిస్ యాక్ట్, 2000') నిబంధనల ప్రకారం, తన కేసు సంబంధించిన తన బాల్యత్వము అభ్యర్దన విచారించి మరియు పర్యవసాన ఉత్తర్వులను ధృవీకరించాలని పిటిషనరు అభ్యర్థిస్తున్నారు. అలాంటి అభ్యర్థన ఏ దశలోనైనా లేవనెత్తవచ్చు, కాబట్టి, తగిన విచారణ తర్వాత నివేదిక కోరాము. నేరం జరిగిన సమయంలో పిటిషనరు బాల్యత్వము ధ్రువీకరిస్తూ, అడిషనల్ సెషన్స్ జడ్జి ఇచ్చిన నివేదికను పరిశీలించిన తర్వాత, రిట్ పిటిషన్ ను అనుమతించి, జువెనైల్ జస్టిస్ యాక్ట్ 2000 కింద గరిష్ట చట్టబద్ధ శిక్ష కంటే ఎక్కువ శిక్ష అంటే మూడు సంవత్సరాల జైలు శిక్ష, అనుభవించిన పిటిషనరును విడుదల చేయాలని ఆదేశించాం.

2. 21.12.2005 తేదీనాటి ఒక సంఘటన కోసం, పిటిషనరును క్రైమ్ నం. 228/05, సత్తుపల్లి, (A.P.) P.S.లో ఇతరులతో పాటు నిందితుడిగా చేర్చారు. 15.12.2009 తేదీనాటి తీర్పు ద్వారా, ఖమ్మంలోని మూడవ అదనపు సెషన్స్ జడ్జి (FTC) పిటిషనరుతో పాటు ఇతర సహ నిందితులను భారత శిక్షాస్మృతి, 1860లోని సెక్షన్ 302తో పాటు సెక్షన్ 34 ప్రకారం, వారిని దోషులుగా నిర్ధారించి, వారికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఈ నేరారోపణను మరియు శిక్షను సవాలు చేస్తూ, పిటిషనరు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు అప్పీలు చేయగా, 10.04.2014 తేదీనాటి తీర్పు ద్వారా అప్పీలును కొట్టివేసి, పైన పేర్కొన్న నేరారోపణ సమర్థించింది. పిటిషనరు సెషన్స్ కోర్టు మరియు హైకోర్టు యొక్క ఏకీకృత ఫలితాలకు వ్యతిరేకంగా, స్పెషల్ లీవ్ పిటిషన్

దాఖలు చేశారు, మరియు ఈ కోర్టు 12.07.2022 తేదీనాటి ఉత్తర్వుల ద్వారా SLPని కొట్టివేసింది.

3. SLPని తొలగించిన రెండు నెలల తర్వాత, పిటిషనరు ప్రస్తుత రిట్ పిటిషన్‌ను దాఖలు చేశారు, బాల్యత్వం యొక్క తనఅభ్యర్థన ధృవీకరించడానికి, మరియు అవసరమైన పర్యవసాన ఉత్తర్వులను ఆమోదించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి మాండమస్ రిట్ జారీ చేయాలని అభ్యర్థించారు.

4. జువెనైల్ జస్టిస్ యాక్ట్, 2000లోని సెక్షన్ 7A(1) ప్రకారం, ఏ కోర్టు ముందునైనా, ఏ దశలోనైనా న్యాయవిచారణ ప్రశ్నను లేవనెత్తవచ్చునని, చట్ట పూర్వాపరాలు ధృవీకరించబడింది, [హరి రామ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ రాజస్థాన్ మరియు మరొకరు (2009) 13 SCC 211], ఈ కోర్టు రిట్ పిటిషన్ లో నోటీసు జారీ చేసింది. పిటిషనరు 1994 నుంచి 1997 వరకు ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లా, విస్సన్నపేట మండలం, పుట్రేల మెయిన్ లోని MPP పాఠశాలలో ఒకటో తరగతి నుంచి మూడో తరగతి వరకు చదివాడని, ఆయన పుట్టిన తేదీ 02.05.1989 అని ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్, PS సత్తుపల్లి, తెలంగాణ రాష్ట్రం జిల్లా ద్వారా అఫిడవిట్ దాఖలు చేసింది. పిటిషనరు యొక్క పాఠశాల పత్రాలపై, బాల్యత్వం ఆధారపడి ఉంది, కాబట్టి, పిటిషనరు లేవనెత్తిన బాల్యానికి సంబంధించిన అభ్యర్థనకు సంబంధించిన విచారణ జరపాలని అదనపు సెషన్స్ జడ్జి (ఫాస్ట్ ట్రాక్ కోర్ట్), ఖమ్మం, ఆంధ్రప్రదేశ్‌ని ఆదేశించడం సముచితమని ఈ కోర్టు భావించింది. పాఠశాల రికార్డుల తయారీకి, సంబంధిత అధికారులను పిలిపించి విచారణ జరిపి అవసరమైన సాక్ష్యాధారాలను నమోదు చేసి నివేదిక సమర్పించాలని సెషన్స్ జడ్జిని ఆదేశించాము.

5. పిటిషనరు యొక్క బాల్యత్వం అంశంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, II అదనపు సెషన్స్ జడ్జి, ఖమ్మం యొక్క నివేదికను పంపింది. 13.05.2023 తేదీనాటి నివేదికలో, II అదనపు సెషన్స్ జడ్జి (FAC), ఖమ్మం, మక్కెళ్ల నాగయ్య పుట్టిన తేదీ 02.05.1989 అని అంతిమంగా నిర్ధారణకు వచ్చారు. C1 నుంచి C7 వరకు ఉన్న పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించడంతోపాటు, సాక్షులు CW-1, CW-2ల మౌఖిక సాక్ష్యాల ఆధారంగా, ఈ నివేదికను రూపొందించబడింది. దాన్ని అంగీకరించడానికి మాకు ఎలాంటి సందేహంలేదు.

6. పిటిషనరు పుట్టిన తేదీ 02.05.1989 అయితే, నేరం జరిగిన తేదీ నాటికి, అంటే 21.12.2005 నాటికి అతని వయస్సు 16 సంవత్సరాల 7 నెలలు. తదనుగుణంగా, పిటిషనరు నేరం జరిగిన తేదీలో చట్ట విరుద్ధ ప్రవర్తన తో ఉన్న బాల్య నేరస్థుడు(1).

7. జువెనైల్ జస్టిస్ యాక్ట్, 2000లోని సెక్షన్ 15(1)(g)తో పాటు సెక్షన్ 16 ప్రకారం పిటిషనరు గరిష్ఠంగా మూడేళ్లు కస్టడీలో ఉండాల్సింది. ఏది ఏమైనప్పటికీ, మన ముందున్న ప్రస్తుత రిట్ పిటిషన్‌లో బాల్యత్వానికి సంబంధించిన అభ్యర్థన మొదటిసారిగా లేవనెత్తబడినందున, 2005లో ప్రారంభమైన క్రిమినల్ లా ప్రక్రియ, పిటిషనరును దోషిగా నిర్ధారించి, ఏకీకృత ట్రయల్ కోర్ట్, హైకోర్టుతో పాటు సుప్రీంకోర్టు కూడా యావజ్జీవ కారాగార శిక్ష విధించాయి. ఈలోగా, పిటిషనరు 12 సంవత్సరాలకు పైగా జైలు శిక్షను[1] అనుభవించాడు. II అడిషనల్ సెషన్స్ జడ్జి, ఖమ్మం నివేదికను ఆమోదించిన తరువాత, పిటిషనరు ను ఇకపై జైల్లో పెట్టడానికి వీల్లేదు.

8. పై అంశాలను పరిగణనలోకి తీసుకుని, రిట్ పిటిషన్ ను అనుమతిస్తున్నామని, మరే ఇతర కేసులోనూ పిటిషనరును నిర్బంధించాల్సిన అవసరం లేకపోతే, వెంటనే విడుదల చేయాలని ఆదేశిస్తున్నాము. ఖర్చులకు సంబంధించి ఎలాంటి ఉత్తర్వులు ఉండవు.

[B.R. గవాయి, న్యాయమూర్తి]

[పమిడిఘంటం శ్రీ నరసింహ, న్యాయమూర్తి]

[సంజయ్ కుమార్, న్యాయమూర్తి]

న్యూఢిల్లీ;
సెప్టెంబర్ 05, 2023

నోట్:

1. 12.07.2022 తేదీనాటి సుప్రీంకోర్టు ఉత్తర్వుల్లో, 13.12.2022 నాటి లెటర్ నెంబర్ RC3/1009/2022, లెటర్ నెంబర్ ప్రకారం పిటిషనరుకు 16 ఏళ్ల జైలు శిక్ష విధించినట్లు పేర్కొంది, RC3/1009/2022, తేది 21.01.2023, జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ ద్వారా ప్రభుత్వానికి రాసిన లేఖలో, ప్రస్తుత కేసులో క్రైం నెంబరు 228/05లో పిటిషనరు కేవలం 12 సంవత్సరాల 03 నెలలు మరియు 10 రోజుల శిక్షను మాత్రమే అనుభవించారు.